## రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేసుకోవాలి : ఎంపీపీ రేణుక


గ్రామ సభలో మాట్లాడుతున్న ఎంపీపీ రేణుక

అర్వపల్లి, అక్టోబర్ 12 : రాజకీయాలకు అతీతంగా ప్రజలు ఏకమై గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని ఎంపీపీ మన్నె రేణుకాలక్ష్మీనర్సయ్యయాదవ్ అన్నారు. గురువారం కుంచమర్తిలో జరిగిన గ్రామ సభలో ఆమె మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధికి సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ ఉగ్గం ఉపేంద్రాలింగరాజు, ఉప సర్పంచ్ సయ్యద్, పంచాయతీ కార్యదర్శి రవీందర్‌రెడ్డి, వార్డు సభ్యులు మన్నె మౌనికాలింగరాజు, తవిటి భాగ్యమ్మ, పానుగంటి సుహాసిని, జాని, మేడి వీరస్వామి, ఉగ్గం శ్రీను, ఎస్.కె.జానిపాషా, ఫీల్డ్ అసిస్టెంట్ ఏడుకొండలు, మహిళా సంఘం అధ్యక్షురాలు స్వరూప, గ్రామస్తులు, అధికారులు పాల్గొన్నారు.

## బూత్ స్థాయి సమావేశాలు నిర్వహించాలి

- మద్దిరాల బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఎస్ఏ రజాక్


బూత్ ఇన్‌చార్జీల సమావేశంలో మాట్లాడుతున్న రైతుబంధు సమితి జిల్లా కో-ఆర్డినేటర్ ఎస్ఏ రజాక్

మద్దిరాల, అక్టోబర్ 12 : మండలంలోని అన్ని గ్రామాల్లో ఏర్పాటు చేసుకున్న బూత్ ఇన్‌చార్జీలు వారి పరిధిలో గల ఓటర్లతో బూత్ స్థాయి సమావేశాలు ఏర్పాటు చేసి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి విజయానికి బాటలు వేయాలని ఆ పార్టీ మండలాధ్యక్షుడు ఎస్ఏ రజాక్ అన్నారు. గురువారం మండల కేంద్రం లోని పార్టీ కార్యాలయంలో బూత్ ఇన్‌చార్జీలు, 100 ఓటర్ల ఇన్‌చార్జీలతో సమావేశం ఏర్పాటు చేసి దిశానిర్దేశం చేశారు. ఇన్‌చార్జీలు ప్రతీ రోజూ ఓటర్లతో మమేకమై బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి వివరించాలన్నారు. ఎమ్మెల్యేగా గాదరి కిశోర్‌కుమార్‌ను మరోమారు గెలిపిస్తే తుంగతుర్తి ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. సమావేశంలో వైస్ ఎంపీపీ బెజ్జంకి శ్రీరాంరెడ్డి, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు కుందూరు విష్ణువర్ధన్‌రెడ్డి, జిల్లా నాయకులు దుగ్యాల రవీందర్‌రావు, గుడ్ల వెంకన్న, ఆకుల ఉప్పలయ్య, మార్కెట్ డైరెక్టర్లు పాతూరి లింగారెడ్డి, తీగల వెంకన్న, భూసాని ఉమామహేశ్వర్, సూరినేని తిరుమల్‌రావు, వడ్డాణం మధుసూదన్, రావుల వెంకన్న, జిలకర చంద్రమౌళి, మల్యాల నర్సయ్య, బీఎస్ ముదిరాజ్ పాల్గొన్నారు.

## అభివృద్ధిని గడపగడపకూ వివరించాలి : రఘునందన్‌రెడ్డి


మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రఘునందన్‌రెడ్డి

తిరుమలగిరి, అక్టోబర్ 12 : ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో బీఆర్ఎస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను గడపగడపకూ వెళ్లి వివరించి పార్టీని మరింత బలోపేతం చేయాలని ఆ పార్టీ మండలాధ్యక్షుడు సంకేపల్లి రఘునందన్‌రెడ్డి అన్నారు. గురువారం తిరుమలగిరి పట్టణ కేంద్రంలో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్‌ను తిరిగి భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని కార్యకర్తలకు సూచించారు. ఈ నెల 29న జరిగే సీఎం కేసీఆర్ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో ఆయా గ్రామాల కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎన్నికల నిబంధనలు పాటించాలి : ఎస్ఐ సైదులు


వర్ధమానుకోటలో మాట్లాడుతున్న ఎస్ఐ సైదులుగౌడ్

నాగారం, అక్టోబర్ 12 : భారత ఎన్నికల సంఘం నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించాలని నాగారం ఎస్ఐ ఎర్ర సైదులుగౌడ్ అన్నారు. మండలంలోని వర్ధమానుకోట గ్రామంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గురువారం స్థానిక గ్రామ పంచాయతీ ఆవరణలో గ్రామస్తులకు అవగాహన సదస్సు నిర్వహించి మాట్లాడారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరుపుకోవాలని సూచించారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో తిరుమలగిరి మార్కెట్ వైస్ చైర్మన్ యారాల రాంరెడ్డి, సర్పంచ్ బోయిని శోభాలింగమల్లు, ఉప సర్పంచ్ ఈదుల కిరణ్‌కుమార్, ఎంపీటీసీ ఈరెటి స్వప్న, గ్రామ శాఖ అధ్యక్షుడు బండగొర్ల యల్లయ్య, అరుణ్, సిబ్బంది శిల నాగరాజు, శ్రీరాములు పాల్గొన్నారు.

# అభివృద్ధి పథంలో కేసారం

**మంత్రి జగదీశ్‌రెడ్డితో సహకారంతో సమగ్రాభివృద్ధి**

**రూ.23.39 కోట్లతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు**

**హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు**



కేసారంలో నిర్మించిన పల్లె దవాఖాన

సూర్యాపేట రూరల్, అక్టోబర్ 12 : ఉమ్మడి రాష్ట్రంలో అభివృద్ధికి ఆమడ దూరంలో, అసౌకర్యాల నడుమ మగ్గిన గ్రామాలు నేడు స్వరాష్ట్రం.. స్వపరిపాలనలో సకల సదుపాయాలు సమకూర్చుకుని అభివృద్ధిలో పట్టణాలకు దీటుగా పోటీ పడుతూ ఆదర్శంగా నిలుస్తున్నాయి. సూర్యాపేట పట్టణానికి కూతవేటు దూరంలో ఉన్న మండల పరిధిలోని కేసారం గ్రామం ఉమ్మడి రాష్ట్రంలో ఎలాంటి ఎలాంటి అభివృద్ధికి నోచుకోక గ్రామ ప్రజలు అంధకారంలో మగ్గిపోయారు. నేడు ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి సహకారంతో కేసారం గ్రామం రూపురేఖలు మొత్తం మారి సరికొత్త శోభను సంతరించుకున్నది. రూ.23కోట్ల 39లక్షల 55వేల 277తో గ్రామంలో పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలౌతున్నాయి. గ్రామంలో ఎటు చూసినా ఆహ్లాదకరమైన పచ్చని, పరిశుభ్రమైన వాతావరణంతో పాటు వీధులన్నీ అద్దంలా మెరిసే విధంగా సీసీ రోడ్లతో కళకళలాడుతున్నది.

### గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులు..

- రూ. 91.75 లక్షలతో ఎస్సీ కమ్యూనిటీ హాల్, సీసీ రోడ్లు, బీటీ రోడ్ల నిర్మాణ పనులు
- రూ.31లక్షల 35వేల 900తో మిషన్ కాకతీయ పథకంలో చెరువులో పూడికతీత పనులు - రూ. 50లక్షల 66వేల 948తో హరితహారం, వైకుంఠ ధామం, డంపింగ్ యార్డు, రైతు వేదిక, పల్లె ప్రకృతి వనం, ఓపెన్ జిమ్, తెలంగాణ క్రీడా ప్రాంగణం, పల్లె దవాఖాన ఏర్పాటు

### సంక్షేమ పథకాలు..

- రూ. 5కోట్ల 98లక్షల 55 వేల 832తో అర్హులైన అన్ని కేటగిరిల వారికి ఆసరా పింఛన్లు అందజేత
- రూ.9 కోట్ల 74లక్షల 85వేల 137తో రైతు రుణ మాఫీ, రైతు బంధు, రైతు బీమా
- రూ. 5కోట్ల 82లక్షల 36వేల 460తో అర్హులైన వారికి గొర్రెలు, బర్రెలు పంపిణీ, స్వయం సహాయక సంఘాలకు రుణాలు, కల్యాణలక్ష్మి, షాదీముబారక్, కేసీఆర్ కిట్, గృహలక్ష్మి వంటి సంక్షేమ పథకాల అందజేత.

ఇంత అభివృద్ధి, సకల సౌకర్యాలు అందుబాటులో రావడంపై కేసారం గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి, మంత్రి జగదీశ్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

### మంత్రి జగదీశ్‌రెడ్డి సహకారంతో గ్రామం అభివృద్ధి



ఎప్పుడూ లేని, ఎవరూ ఊహించని విధంగా మంత్రి జగదీశ్‌రెడ్డి సహకారంతో గ్రామం అభివృద్ధి చెందింది. గ్రామంలో ఎలాంటి సమస్య వచ్చినా వెంటనే మంత్రి దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే పరిష్కరించేవారు. మంత్రి, గ్రామస్తుల సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసుకుంటాం

– మెంతబోయిన నాగయ్య, సర్పంచ్, కేసారం

## చేనేత వస్త్రాల తయారీ పరిశీలన

- ఎన్ఐఆర్‌డీ ఆధ్వర్యంలో పలు సంస్థల ప్రతినిధులు పోచంపల్లి సందర్శన


పోచంపల్లి చేనేత సహకార సంఘంలో ఇక్కత్ పట్టు చీరెలను పరిశీలిస్తున్న పలు సంస్థల ప్రతినిధుల బృందం

భూదాన్ పోచంపల్లి అక్టోబర్ 12 : ఇక్కత్ వస్త్రాలకు ప్రపంచ ప్రసిద్ధి చెందిన భూదాన్ పోచంపల్లిని ఎన్ఐఆర్‌డీ ఆధ్వర్యంలో పలు సంస్థలకు చెందిన 30 మంది ప్రతినిధుల బృందం గురువారం సందర్శించింది. టూరిజం సెంటర్ పోచంపల్లి చేనేత సహకార సంఘంలో ఇక్కత్ పట్టు చీరెలను వారు తిలకించారు. చేనేత కళాకారుల ఇండ్లకు వెళ్లి చేనేత వస్త్రాల తయారీ విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్ఐఆర్‌డీ అసోసియేట్ ప్రొఫెసర్ ఆకాంక్ష శుక్ల మాట్లాడుతూ.. పోచంపల్లి చేనేతకు ఆన్‌లైన్ ద్వారా మార్కెటింగ్ విధానాన్ని తెలుసుకుంటున్నట్లు, మరింత ప్రాచుర్యం కల్పించే దిశగా అధ్యయనం చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## ఫిజియోథెరపీకి పేర్లు నమోదు చేసుకోవాలి : ఎంఈఓ


విద్యార్థులకు ఫిజియోథెరపీ చేస్తున్న డాక్టర్ కృష్ణ

నూతనకల్, అక్టోబర్ 12 : ఫిజియోథెరపీ కోసం ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులు పాఠశాలలో పేర్లు నమోదు చేసుకోవాలని ఎంఈఓ రాములునాయక్ అన్నారు. మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనంలో ప్రత్యేక అవసరాల విద్యార్థులకు గురువారం ఫిజియోథెరపీపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ప్రతి గురువారం ఎమ్మార్సీ భవనంలో ఫిజియోథెరపీ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఫిజియోథెరపీ డాక్టర్ కృష్ణ, టీచర్ రేపాక లింగయ్య పాల్గొన్నారు.

## హత్యాయత్నం కేసులో ఇద్దరికి ఐదేండ్ల జైలు

అడ్డగూడూరు, అక్టోబర్ 12 : హత్యాయత్నం కేసులో ఇద్దరు దోషులకు భువనగిరి అడిషనల్ అసిస్టెంట్ సెషన్స్ కోర్టు 5 సంవత్సరాల జైలు శిక్ష, రూ.వెయ్యి జరిమానా విధించినట్లు ఎస్ఐ డి.నాగరాజు గురువారం తెలిపారు. మండలంలోని కంచనపల్లి గ్రామానికి చెందిన బాషబోయిన శ్రీను, బాషబోయిన శేఖర్ అదే గ్రామానికి చెందిన బాషబోయిన లింగయ్యపై 2019లో హత్యాయత్నానికి పాల్పడ్డారు. కేసు విచారణలో దోషులుగా తేలడంతో న్యాయస్థానం వారికి జైలు, జరిమానా విధించింది.


కొండమడుగులో వాహన తనిఖీలను పరిశీలిస్తున్న అడిషనల్ డీసీపీ రవికుమార్

## వాహనాల తనిఖీలు

బీబీనగర్, అక్టోబర్ 12 : మండలంలోని కొండమడుగు మెట్టు వద్ద జాతీయ రహదారిపై గురువారం అడిషినల్ డీసీపీ రవికుమార్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలక్షన్ కోడ్ అమలులో ఉన్నందున ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలని, సరైన పత్రాలు లేకుండా నగదు తరలిస్తే సీజ్ చేయాలని సిబ్బందికి సూచించారు. ఆయన వెంట ఎస్ఐ యుగేందర్‌గౌడ్, సిబ్బంది ఉన్నారు.

### మోత్కూరులో..

మోత్కూరు : ఎన్నికల నియమావళి అమలులోకి రావడంతో జిల్లాలో పోలీసులు తనిఖీలను ముమ్మరం చేశారు. గురువారం మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రంలో, మండలంలోని పాటిమట్ల, అనాజిపురం క్రాస్ రోడ్డులో పోలీసులు వాహనాల తనిఖీలను నిర్వహించారు. సూర్యాపేట, తొర్రూరు మార్గాల నుంచి వచ్చి పోయే వాహనాలను తనిఖీ చేసి సరైన పత్రాలు లేని వాహనాలను పట్టుకుని మండల రెవెన్యూ అధికారులకు అప్పగించినట్లు ఎస్ఐ శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు.

## అర్చక పురోహిత సంఘం జిల్లా నూతన కమిటీ

నూతనకల్, అక్టోబర్ 12 : తెలంగాణ అర్చక పురోహిత సంఘం జిల్లా నూతన కమిటీని గురువారం ఎన్నుకున్నారు. సంఘం జిల్లా కమిటీ సర్వసభ్య సమావేశాన్ని మండల కేంద్రంలోని సాయిరామ్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. అధ్యక్షుడిగా అబ్బోజు సతీశ్‌కుమార్, కార్యనిర్వహణ అధ్యక్షుడిగా చొల్లేటి శ్రీకాంతాచారి, ఉపాధ్యక్షుడిగా శ్యామ్‌సుందరాచార్యులు, ప్రధాన కార్యదర్శిగా వరిపూర్ణాచార్యులు, భాస్కరాచార్యులు, సహాయ కార్యదర్శులుగా నితిన్‌శాస్త్రి, విశ్వనాథశాస్త్రి, కోశాధికారిగా బ్రాహ్మాండ్లపల్లి యాకూబ్‌చార్యులు ఎన్నికయ్యారు.